జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 12 | మే | 2025 • పేజీలు : 3

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, మే 11(ప్రజాజ్యోతి):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం గిరిజన దర్బార్ ని ర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ జరుతుందని, ఈ సమావేశానికి ఐటీడీఏలోని అన్నిశాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. గిరిజ ను లు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని పీవో తెలిపారు.

# స్వార్ధం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక



- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె . సాబీర్ పాషా**

**కొత్తగూడెం, మే 11, ప్రజాజ్యోతి :** స్వార్ధం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె . సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితం లో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని, మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్దే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులను మరువవద్దని, వారిని కడదాకా కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్,మే11, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి నిరుపేదకు అందిస్తామన్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. బేస్ మీట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బోరెం వెంకటేశ్వర్లు, విజయ దంపతుల కుమారుడు బోరం సంపత్ కుమార్, సారిక నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, బూర్గంపాడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ ఉపసర్పంచ్ లు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, మండల నాయకులు కైపు శ్రీనివాస్ రెడ్డి, చల్లా వెంకటనారాయణ, భజన ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం



**బూర్గంపహాడ్,మే11, ప్రజా జ్యోతి :** ఎంసెట్ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరొకసారి విజయకేతనం ఎగరవేశారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎ.రస్మిత రెడ్డి 8688 ర్యాంకుతో ఫస్ట్ ర్యాంకు సాధించగా ఆర్.వినయ్ శరణ్ చౌదరి 11522 వ ర్యాంకుతో సెకండ్ ర్యాంకును సాధించారు. అగ్రికల్చరల్, ఫార్మసీ విభాగంలో విహెచ్. సాత్విక 20143వ ర్యాంకుతో ఫస్ట్ ర్యాంకు సాధించగా షేక్.సన 21406వ ర్యాంకుతో సెకండ్ ర్యాంకు సాధించగా, మరో నలుగురు విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో 25000 లోపు ర్యాంకులను సాధించారు. అగ్రికల్చరల్ ,ఫార్మసీ విభాగంలో ముగ్గురు విద్యార్థులు 27000 లోపు ర్యాంకులను సాధించినట్లు ఆ కళాశాల చైర్మన్

మిగతా 2 లో...

## ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్

# విద్యార్థుల ర్యాంకుల మోత



**భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ర్యాంకుల మోత మోగించి, ప్రభంజనం సృష్టించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగం లో గుడుమసు జ్యోత్స్న ప్రియ (2524ఈ 06237) 5955 ర్యాంక్, మొహమ్మద్ సన తబస్సుమ్ (2525జె01028) 7283 ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని (2522జి03005) 10067 ర్యాంక్ కవురు జాహ్నవి 2526హె 05173) 12976 ర్యాంక్, బాజీ మోక్షిత (2521 హెచ్ 05090) 14998 ర్యాంక్, తలబత్తుల ఎస్ ఎస్ హెచ్ వంశీ ధర్ (2522 కె 02051) 15908 ర్యాంక్ సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదే విధంగా బైపీసీ విభాగం లో ఒంటెద్దు గ్లోరీ (2511 హెచ్ 06440) 8994 ర్యాంకు, కుంజా సాయి పూజిత (2511 హెచ్ 01067) 12673, దాసరి స్రావిక(2513 జె 01104) 17611 ర్యాంక్ సాధించి సత్తా

మిగతా 2 లో...

## ఎంసెట్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల విజయకేతనం

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ బిఎన్ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బిఎన్ఆర్ మాట్లాడుతూ గ్రామీణ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు బ్రిలియంట్ కాలేజ్ నందు ఎంసెట్ కోచింగ్ తీసుకుని 99శాతం ఉత్తీర్ణత సాధించినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మరొకసారి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్ర స్థాయిలో నిలిపారని అన్నారు. ఈ ఎంసెట్ ఫలితాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు , అధ్యాపకులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ర్యాంకుల మోత

(మొదటి పేజీ తరువాయి...)

చాటారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 468 మార్కులు తోపాటు బైపీసీ విభాగంలో 438 మార్కులు సాధించి సత్తా చాటిన విషయం తెలిసిందే ద్వితీయ సంవత్సర ఫలితాలలో 993 మార్కులు సాధించి రాష్ట్రంలోనే లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ సంస్థలు ఎంసెట్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి రమేష్ బాబు, మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబులు మెమెంటో అందజేసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు 60 మందికి పైగా ఎంసెట్ లో అర్హతను సాధించారని అన్నారు. అదేవిధంగా ఇంటర్, ఎంసెట్, మెయిన్స్ లోను ఉత్తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. ఇంటర్ ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ వెబ్సైట్ ఫలితాలలో ర్యాంకులు మోత మోగించడం గర్వకారణమని అన్నారు. ఈ ఫలితాలు తమపై బాధ్యత మరింతగా పెంచాయని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిఓకు సమ్మె నోటీస్ అందజేసిన టియుసిఐ



**టేకులపల్లి, మే11,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి మండలం కేఓసి పిఓ గోవిందరావుకు టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం మే 24 జరిగే సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా మే 20న జరిగే సమ్మెలో బొగ్గు రవాణాచేసే టిప్పర్ డ్రైవర్లు, ఇల్లందు, కొత్తగూడెం, నవభారత్, బిపిఎల్ తదితర బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్న కార్మికులు సమ్మెలో పాల్గొంటారని పిఒకు తెలియజేసి వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కార్, యాక్సిడెంట్లకు డ్రైవర్లని దోషులుగా చేస్తుందన్నారు. మోటార్ హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని తెచ్చి డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మే 20న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని కేఓసి టిప్పర్ డ్రైవర్లకు పిలుపునిచ్చారు. బొగ్గు టిప్పర్ల యూనియన్ ప్రెసిడెంట్ నల్లవెల్లి నరసింహారావుకు సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. వారు ఈ సమ్మెకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గూగులోత్ మధార్ పాల్గొన్నారు.

# ఆదివాసి విద్య కుసుమం జ్యోతిర్మయి

- ఏజెన్సీ 'విద్యా జ్యోతి' ర్మయి కి అభినందనల వేలువ



**భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి :** ఏజెన్సీ మారు మూల ప్రాంతమైన చర్లలో ప్రాథమిక విద్యను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సంపాదించిన ఆదివాసి విద్య కుసుమం ఈసం జ్యోతిర్మయి కి అభినందనల వెల్లువ కొనసాగుతుంది. పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఈసం అనంతయ్య జగన్మోహిని ల కుమార్తె అయిన జ్యోతిర్మయి మొదటి నుండి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్. డిగ్రీ లను పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేయడంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీలోనే ఫిజిక్స్ పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తో పాటు భద్రాచలం ఏజెన్సీకే విద్యా జ్యోతి గా నిలిచారు. ఆదివాసి కుటుంబంలో జన్మించిన జ్యోతిర్మయి చిన్ననాటి నుండే తన కలను సాకారం చేసుకునేందుకు విద్యనే ప్రధాన ఆయుధంగా చేసుకొని తండ్రి అనంతయ్య సలహాలు సూచనలతో పాటు తల్లి జగన్మోహిని ప్రోత్సాహంతో నిరంతరం విద్య పైనే దృష్టి సారిస్తూ నేడు డాక్టరేట్ సాధించి విద్యకు పేదరికం అడ్డురాదని నిరూపించారు.

### 'విద్యా జ్యోతి' ర్మయికి అభినందనల వెల్లువ

ఫిజిక్స్ విభాగంలో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన జ్యోతిర్మయిని భద్రాచలంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు పలురు ప్రముఖులు అభినందించి సత్కరిస్తున్నారు. ఆదివారం ప్రభా శంకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైజాగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ జిఎస్ శంకర్రావు పట్టణంలోని భగవాన్ సూపర్ మార్కెట్ ఆవరణలో జ్యోతిర్మయిని ఘనంగా సన్మానించి ఆమె తల్లిదండ్రులైన అనంతయ్య జగన్మోహినిలను సత్కరించారు. ఈ సందర్భంగా జిఎస్ శంకర్రావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్య ను అభ్యసించి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసిన ఆదివాసి విద్య ఆణిముత్యం జ్యోతిర్మయి అని కొనిఆడారు. ఆడపిల్లలకు అవకాశం కలిపిస్తే సాధించలేనిది ఏమీ లేదని జ్యోతిర్మయి మరోసారి నిరూపించారని అన్నారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహించే వారికి 24 గంటలు 365 రోజులు పని ఒత్తిడి అధికంగా ఉండటంతో కుటుంబానికి సమయం పూర్తి స్థాయిలో కేటాయించే అవకాశం తక్కువగా ఉంటుందని అయినప్పటికీ అనంతయ్య తన కుమార్తెను ఉన్నత స్థాయిలో చూడాలని లక్ష్యంతో తనకు కావలసిన సలహాలు సూచనలు అందిస్తూ ప్రోత్సహించారని తల్లి జగన్మోహిని సైతం అనునిత్యం కూతురుకి కావలసిన సహకారాన్ని అందిస్తూ జ్యోతిర్మయి విజయంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా జ్యోతిర్మయి వంటి విద్యావేత్తలను సన్మానించడం గర్వకారణమని, జ్యోతిర్మయి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి భద్రాచలం ఏజెన్సీకి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ కవి ప్రసాద్ పాల్గొని జ్యోతిర్మయిని అభినందించారు.

## లచ్చగూడెంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- హాజరైన సంజీవ్ నాయక్





**ఇల్లందు, మే 11, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఆదివారం గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు బిఆర్ఎస్ నాయకుడు, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు, స్థానిక నాయకుడు యుగేందర్, కుంజ కృష్ణ, ఆలెం వెంకటేశ్వర్లు, ఈసం సీతారాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాలలో బీసీ గురుకుల విద్యార్థి ప్రతిభ



**అన్నపురెడ్డిపల్లి,మే11,ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంజనీ రింగ్ ప్రవేశ పరీక్షలో అన్నపరెడ్డిపల్లి మండలం మరియు గ్రామంలో నిర్వహించబడుతున్న మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థి టి.సాకేత్ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 1562 ర్యాంకు సాధించాడు. బీసీ గురుకులంలో చదు వుతూ కార్పొరేట్ కళాశాలకు సైతం పోటీగా నిలబడి ఇంత మంచి ర్యాంకు సాధిం చిన విద్యార్థిని తెలంగాణ బిసి గురుకులాల కార్యదర్శి బి.సైదులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.సి.ఓ శ్రీ సి.హెచ్.రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.ఓ బ్యాలా రాణి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కే.బురాన్ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## పాలిసెట్ కి సర్వం సిద్ధం



**భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి :** మే 13వ పాలిసెట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ భద్రాచలం ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్ కే . జాన్ మిల్టన్ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ (4801), ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ సైన్స్ బ్లాక్(4807) రెండు సెంటర్లలో 719 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కేంద్రాలకు ఒక గంట ముం దుగానే అభ్యర్థులు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సెంటర్ లోకి అనుమతి ఇస్తామని, పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన సెంటర్ లోనికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్, హెచ్. బి. పెన్సిల్, బ్లాక్/ బ్లూ బాల్ పాయింట్ పెన్ మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్, వాచ్, మొబైల్స్, పర్సులు, షూస్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించేది లేదని చెప్పారు. హాల్ టికెట్ పై ఫోటోలు స్పష్టంగా లేని అభ్యర్థులు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా తమ ఫోటోలను ధ్రువీకరించుకోవాలని తెలిపారు.

## అమరవీరులరా జోహార్లు

**పాల్వంచ(రూరల్), మే 11, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ మండలం పరిధిలోని కేటీపీఎస్ (స్ పి ఎఫ్)కేటీపీఎస్ సెక్యూరిటీ సిబ్బంది, కేటీపీఎస్ వాసులు పాకిస్థాన్-ఇండియా ఆపరేషన్ సింధూర్ లో భారత దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కు ఘన నివాళులు అర్పించి, కొవత్తులతో ర్యాలీ నిర్వహించారు. భారతదేశం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడి భారతీయుల కోసం అమరులు అయినా మన వీరాజావాన్లకు ఇవే మా జోహార్లు, ప్రాణాలు అర్పించడం, గర్వకారణం, సుప్రతిదయాకమని అన్నారు. ఈ సందర్భంగా ప్రాణాలు కొల్పోయిన అమరవీరుల కుటుంబాలు ధైర్యంతో ఉండాలన్నారు.



# అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ(రూరల్), మే 11,ప్రజా జ్యోతి :** కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుండే పరిసర గ్రామాల నుండి, జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహనపూజలు,తలనీలాలు, అమ్మవా రికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు.

### భక్తులకు మజ్జిగ వితరణ...

కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దాతలు సామినేని రమేష్–లక్ష్మీకుమారి, అత్తులూది రాంబాబు–ధనలక్ష్మి, మరకల నరసింహారెడ్డి–రాధ, తిరుమలాచారి–లక్ష్మి శ్రీ వేణు–రేఖ భక్తులకు మజ్జిగను పంపిణి చేశారు.

## తోటమళ్ల సురేష్ బాబుకు జాతీయ పురష్కారం



**భద్రాచలం టౌన్, మే 11, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణానికి చెందిన ఫీజికల్ సైన్స్ స్కూలు అసిస్టెంట్ ఉపాధ్యాయుడు, ప్రముఖకవి సురేష్‌బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ పురష్కారం లభించింది .ఏలూరులో మే 10 11 తేదీ లలో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితీ సంబరాలలో సురేష్‌బాబు తన కవితా గళం వినిపించారు . ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ , శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్ లు ఈ సందర్భంగా సురేషబాబు కు కవిరత్న జాతీయ స్థాయి పురష్కారాన్ని అందించి జ్ఞాపిక , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్ బాబు ను చర్ల మండల విద్యాధికారి , తేగడ హై స్కూలు ప్రధానోపాధ్యాయ్యుడు పీవీ రమణ అభినందించారు .

## అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్మించాలి

- సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ(రూరల్), మే 11, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం అన్నారు. గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం, ఒడ్డుగూడెం, నారాయణరావు పేట, నాగారం, జగన్నాధపురం, బసవతార కాలనీ, సోముల గూడెం, లక్ష్మీదేవి పల్లి, రేగుల గూడెం, తుమ్మలగూడెం, ఉలవనూరు, మందెరికలపాడు, మొండి కట్ట, కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కెఓసిలో బస్సును పునరుద్దరించాలి



**టేకులపల్లి, మే 11, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఓసిలో కార్మికుల సౌకర్యార్థం విధులకు హాజరు కావడం కోసం 3 షిఫ్ట్ లలో బస్సు సౌకర్యం ఉండేదని, ఆ బస్సు టెండర్ ఈనెల 8తో ముగియడం జరిగిందని, వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఏఐటియుసి ఫిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్ కోరారు. ఆదివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిరసన తెలిపి మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్ పూర్తయిన బస్సు స్థానంలో సంస్థ బస్సును ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ జాప్యం మూలంగా కార్మికులు గత 3 రోజుల నుంచి వారి సొంత వాహనాలపై విధులకు హాజరుకావాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంస్థ స్పందించి త్వరితగతిన బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల శ్రీనివాస్, కనకరాజు, ధల్ సింగ్, ఉమామహేశ్వరరావు, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుడా నీకు వందనం..!

- మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ




**టేకులపల్లి, మే11,ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బోడు ఎక్స్ రోడ్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన అమరుడైన గిరిజన బిడ్డ మురళి నాయక్ అతని పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. కుటుంబానికి 2 కోట్ల ఎక్స్రేషియా ప్రకటించాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని భారత ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాల్ సింగ్ నాయక్ ,టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు హత్తి రామ్ నాయక్, బిజెపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుణ్య నాయక్ , బిఎస్ఎన్ఎల్ డి ఈ బానోత్ సక్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుగా వెంకటేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలూ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, మంగీలాల్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నువ్వు లేనిదే నేను లేను

- దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం, మే 11, ప్రజాజ్యోతి :** అమ్మ నువ్వు లేనిదే ఈ ప్రపంచాన్ని నేను చూడలేను. సృష్టిలో రెండక్షరాల ప్రేమను పంచి ఆ మధురానుబుతులను మిగిల్చి నాకు జన్మనిచ్చినా నువ్వు లేనిదే నాకు ఈ జన్మ లేదని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సిపిఐ మహిళ నాయకురాలు కరీషా రత్నకుమారి. అన్నారు. ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సత్యసాయి అనాధ ఆశ్రమంలో స్వర్గీయ బీరా రాజేశ్వరి జ్ఞాపకార్థం ఆమె తనయుడు బీర రవీందర్ రావ్ ఆధ్వర్యంలో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలను జరిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బీర రాజేశ్వరి జ్ఞాపకంగా కేకు కట్ చేసి మిఠాయిలను పంచారు. వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా ఆశ్రమం లో మాతృ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సృష్టిలో అన్నిటికన్నా విలువైనది అమ్మ ప్రేమే నని ఆ అమ్మ ప్రేమకు విలువ కట్టలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు సీమకుర్తి రామకృష్ణ, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కన్న కొడుకే కాలయముడయ్యాడు.!

- భార్య,కన్నకొడుకే కడతేర్చాడు!





**టేకులపల్లి, మే11,ప్రజాజ్యోతి :** అల్లారుముద్దుగా పెంచుకున్న కన్న కొడుకే కాలయముడయ్యాడు. తండ్రిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన వాడే దారుణంగా కడతేర్చిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. టేకులపల్లి ఎస్సై ఏ. రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. తరచూ మద్యం తాగి ఇంట్లో భార్య పిల్లలతో గొడవ పడుతున్నాడని అనే విషయంపై పట్టలేని కోపంతో తన పెద్ద కొడుకు దారావత్ తరుణ్ , భార్య విజయలు భర్త సుక్కో ను విశిక్షణ రహితముగా కొట్టడంతో సొమ్మ సిల్లీ పడిపోయాడని మరలా లేస్తే తిరిగి మాపై దాడి చేస్తాడని ఆలోచనతో తండ్రి అని తరుణ్ కు, భర్త అని విజయలు మరిచి శత్రువు లాగా మానవత్వం మరిచి బయట ఉన్నటువంటి రేకులకు ఉరివేసి అతని ఊపిరిని గాలిలో కలిపారు. తన చిన్న కొడుకు ధరావత్ అరుణ్ తన అత్త కొడుకు అయినా కళ్యాణ్ కి ఫోన్ చేసి మా నాన్న ఇంట్లో ఉరి పెట్టుకున్నాడని చెప్పగా వారు వెళ్లి చూసేసరికి రేకులు ఉన్నటువంటి ఐరన్ పైప్ కు వేలా డుతూ ఉన్నాడు. వారు కిందకి దింపి చూడగా అతని వంటిపై తీవ్రమైన గా యాలు తగిలి శరీరం మొత్తం కమిలిపోవడం పోలీసులకు సమాచారం ఇవ్వ డం జరిగింది. రేయ్ అనగా పగలనకా కష్టపడిన చదివించి ఒకదానికి తీసు కొచ్చే క్రమంలో కొడుకు ఎన్నిసార్లు చెప్పినా మాట వినకపోయేసరికి కొడుకు ఏ వృత్తిలో అయితే లబ్ధి పొందుతాడో ముందు చూపుతో చూసేవాడే తండ్రి, కానీ తండ్రిపై రవ్వంత ప్రేమ లేకపోవడం ఈ లోకంలో కన్న పేగు బంధానికి విలువ లేకపోవడం ఎంతో దురదృష్టకరమని చుట్టుపక్కల గ్రామ స్తు లు ఆరోపిస్తున్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ మృతుడి చెల్లి అయిన బానోత్ బుజ్జి ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**అశ్వారావుపేట, ప్రజాజ్యోతి, మే 11 :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన నామాల బాబ్జి (32) అశ్వారావుపేట పట్టణంలోని నందమూరి నగర్ లో నివాసముండే తన చెల్లి జలాది కాంతిరేఖను వేసవి సెలవులకు తీసుకు వెళ్లేందుకు వచ్చాడు. సెంటర్ కు వెళ్లి వద్దామని మృతుడి బావ పవన్ తన ద్విచక్ర వాహనంపై బామ్మర్దిని ఎక్కించుకొని వెళ్ళి వస్తుండగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట కు వస్తున్న ఐషర్ వ్యాన్ ను బార్డర్ చెక్ పోస్ట్ వద్ద ఢీకొనటంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా బాబ్జి చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. పవన్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.